యా కాదు కాదు నిజము ముమ్మాటికీ నిజము. నాకోరకై నాబావ ప్రాణములను విడచెను. నామీదనుండు ప్రేమచే అసువుల బాసె ఆహా ప్రేమ ఎంత చెడ్డది. హా మనోహరా! సుందరా అని ఆతనిపై బడి ఏడ్చుచూ గుండెలలోనున్న ఖడ్గమును తీసి ఆహా ఖడ్గమా ఎంత మంచిదానవు మాయిద్దరనూ కలపిందానవు నీవేకదా. బావా నేనునూ వచ్చుచున్నాను. అనుచూ కుసుము అని తానును పొడుచుకొని మరణించె ఆహా ప్రేమ ఎంత చెడ్డది. యిరువురును ఒక్కదఫా అన్యోన్య ప్రేమచే ప్రాణములు విడిచిరి. కాబట్టి ఓ భారతపురుషులారా ప్రేమకు మీరు కూ జిక్కవలదు. చూచితిరా సుశీలాసుందరుల ఆఖరు దశ. యిక శెలవు మళ్లీ కలుద్దాం. ఆఖరు వాక్యానికి కోప్పుకోకండి. Good bye

---

# తేఁటివలపు.

శబ్బిసు సత్యనారాయణరావు.

ఈష్టర్ శెలవుల పట్టంచేత వైజాగ్ పోతున్నాను. సాధారణంగా ప్రయాణం చేసే విలాసపురుషలకు బెడ్డింగు, సూటుకేసు తప్ప మరేమీ వుండదు. నేను యింటర్ క్లాసు సింగిల్ కంపార్టుమెంటులో నా బెడ్డింగ్‌తో సహా ప్రవేశించాను. బెడ్డింగ్ మీద మేను వాల్చి సిగరెట్టు ముట్టించాను. సిగరెట్టు అతిచలాక్‌గా కాలిపోతూంది కాలటంలో దాని పరిమళం వెల్లడిచేస్తూ కాలుతూంది. "తులం 5 రూపాయల కస్తూరైనా యింత పరిమళంగా వుంటుదా?" అన్న సందేహం కలిగింది. చేతిలో "Film news" (ఫిల్మ్ న్యూస్) పత్రికను తిరగవేస్తూన్నాను. గోదావరి ఎక్స్‌ప్రెస్ విడిచిపెట్టడానికి పాసింజరు బండికి 5 ని॥ టైము ంది. చాలాహడావుడిగా సూటుకేసు పట్టుకొని వొకాయన 17 సం॥ వయస్సుగల అమ్మాయిని వెనక తీసుకొని తిన్నగా నేనున్న కంపార్టుమెంటులోకి ప్రవేశించాడు. అతను గవర్న మెంటు సర్వీసునుంచి "రిటైరు" అయినట్టుగా కనబడుతున్నాడు. సూటుకేసాక దగ్గఱుంచి, అమ్మాయికి స్థానం కనపర్చి, తానొకదగ్గర కూర్చొని, "ఎచ్చటకి పోతున్నారు?" అని నన్ను ప్రశ్నించాడు. "వైజాగ్ వెల్తున్నా"నని చెప్పాను. "మీస్వగ్రామమేనా?"

"కాదు" "అయితే, ఉద్యోగమేమిటి?" "లా" చదువుతున్నానండి" అనగానే ప్రక్కనేవున్న అమ్మాయి నావైపు వోరగా చూచింది. చూచీచూడగానే నాశరీరం Automatic mechinary (పులకరం) అయిపోయింది. Ever ready battery మోస్తరుగా నాకళ్లు ఆమెవైపుకి ఫోకస్ చేసాయి. మాట్లాకుదామా వద్దాఅని సందేహం తోచింది. కాని ఎప్పుడో H. W. Long fellow నాచెవులో ధయిర్యమిని " Act-act in the living present " అనిహాలు పార్ యింజక్షన్ యిచ్చాడు. ప్రక్కనున్నాయనమాత్రం నాఅభినయం కనిపెడ్తునా. అదేమిటోగాని ఆఅమ్మాయి చూపులు ఆమాయిక త్వాన్ని తెలియజేసాయి. నాగరికత అంతగా కనిపించనప్పటికి అతివ ఆకర్షనీయంగానే వుంది.

566

అనేకప్రయత్నాలు చేసాను నావైపుచూడవద్దని ఫిల్మనిర్మాణ్ మాయిరవురకు మధ్య తెరకట్టిందని యోగించాను.

లాభంలేక పోయింది. ఆమె నగుమోమును అభివర్ణించేను. ఆలేమ అంగసౌష్టవానికి ఆనందించెను ముగ్ధమృదుమధురమైన మాటలకు ముగ్ధుడైపోయాను. కాలంగడచిపోతుంది. అదేనాకు ప్రవృత్తి. సామర్లకోట స్టేషనులో బండి ఆగింది "నాన్నగారూ! నేను పెట్టెనందిస్తామీాకు ముందు దిగండి" "అయ్యో! నేనందిస్తానండి" అన్నాను అనుకుమారి పెట్టె అందించేత ఆయాసమయినా ఇడవానికి నాహృదయం సమ్మతించలేదు. నాలో ఉద్భవించిన ఆ అవ్యాజమయిన కరుణకు నేనే ఆశ్చర్యపడ్డాను. ఆకలికి కష్టమైతే నాకేం!! ఆమె బండిదిగుతూ నావైపు కడసారిచూచింది. హృదయంలో ఆవేదన ఆమె నాకెవరు? ఆమెతో నాకెట్టి సంబంధముంది? మనసు మూగబోయింది.

పిఠాపురంస్టేషను—"అమ్మా! రావే యీ పెట్టె ఖాళీగావుంది. ఇందులో నేకూర్చుందామే!" ఈమాటలు వినబడేసరికి చప్పున లేచి చూచాను. ఒకాయన రెండుపెట్టెలు ఒకపరుపు నేనున్న కంపార్టుమెంటులో ఎగుమతిచేస్తున్నాడు. ఆయన వెనకాలే పిల్లవాడొకడు ప్రాయంకడచిన వృద్ధబాల్యయౌవనదశలు తొంగిచూస్తున్న జవ్వనంకల అమ్మాయి వొకతె నాకంపార్టుమెంటులో యెక్కారు. పెట్టెలు, పరుపుయెక్కించిన ఆసామీ, "నేను వెళ్తున్నాను. జాగ్రత్త పిల్లవాడు బహుభద్రం" అంటూ నిష్క్రమించాడు. బండి కదలింది. ఆమె నావైపు...  ......

అబ్బ! ఇప్పుడు నాహృదయభారంతగ్గింది. నవనాగరకతా ప్రపంచకానికి ప్రథమ సోపానంలాగకనిపిస్తుంది. శేయువ్వనఛాయలు చమత్కారంగా తొంగి చూస్తున్నాయి. అకట్టుపొగస్సు జుట్టులీరు చెవులకు లోలకులు ముక్కునబేసరు, చేతికి బంగారు గాజులు, మెడలో రెండుపేటల బంగారుగొలుసు కాళ్ళకుపట్టీలు, అర్ధచంద్రాకారంగా నున్న కాగితపు పువ్వులరిబ్బను, ఆయమయలోక సౌందర్యాన్ని చాటుతున్నాయి. ఇటువంటి వాతావరణంలో ఎవరిహృదయంలోనైనా అణుమాత్రమైనా ఉరుములు మెఱుపులు కలగకుంటాయా? అయినా ప్రయత్నించాను చూడకపోవాలని "తుమ్మెదకురు గంధసింధుర మదధార గాలిసోక మనసుచెదరదా? గోలగా చనదా? తప్పా?" అన్నా మహాకవి వాక్యం జ్ఞప్తికి వచ్చింది. తక్షణమే అమెవైపు చూచాను. అప్పుడాము చలించింది. అన్నవరంస్టేషనులో బండి ఆగింది. ప్లాటుఫారంమీాద ఆపిల్సు అమ్ముతూన్న కుఱ్ఱవాడ్ని పిలిచి రెండుపండ్లు పుచ్చుకొని ఏడుస్తూన్న కుఱ్ఱవానిచేతిలో పెట్టాను. వెంటనే ఆమెముఖంలో ఉద్రేకం "ఎక్కడికి వెళతారు?"............ఆమె తల్లిని "తుని" "తుని వచ్చేస్టేషనే" అమ్మాయివదనంలో ఆశ్చర్యత నాకుమాత్రం వాళ్ళుబండి దిగేటప్పుడు సాయంచేయాలనే అభిలాషగా వుంది. బండి తుని స్టేషనులో ఆగింది. బండిదిగి లైసెన్సుకూలీని పిలిచి సామానంతా దింపించి, జాగ్రత్తగా అవతలకు సామానంతా తీసుకొనివెళ్ళమని కూలితో చెప్పి పంపించాను. "ఆ! ఏమంటున్నారు?

567

ఈఅవస్థంతా మీకెందుకు? ఆమెతో సంబంధం లేనప్పుడు" అంటున్నారా ?" లేకేం వుంది. మేఘానికి మెఱుపుకి యెట్టి సంబంధముందో, అయస్కాంతానికి యినుముకి యెట్టి సంబంధముందో, చంద్రునకు చంద్రికకు యెట్టి సంబంధముందో, పువ్వుకి పరిమళానికి యెటువంటి సంబంధముందో అటువంటి సంబంధముండబట్టి నేను ఆమెకు సాయంచేయటానికి కారణం. "మీ మేలుమఱువను." అన్నట్టుగా జాలికరమైన చూపొకటి చూచిందామె నావైపు. ప్రయోజనమేమిటి ? హృదయాఘాతం తప్ప. నాకంపార్టుమెంటులో అంధకారం మేను వాల్చాను. ఏమీ తోయ్యటంలేదు. తుని ప్లాటుఫారంమీద అమ్ముతూన్నటీ మరింత వికారం కలుగజేసింది. అటువంటి వికారంలో కూడా ఆఅగ్నాయి వదనమే అనేకసార్లు కనబడుతుండేది. ఏట్రాజిడీహీరోలాగా "హా! హాతవిధి! ఇంకేదిదారి" అని గోలపెడదామనుకున్నా గాని ప్లాటుఫారం అయిగ్రోయింది. సిగరెట్టు ముట్టించి ప్లాటుఫారంమీద యిటు అటూ తిరగటం ప్రారంభించాను. "అబ్బా! పాడుకోక! ఎంతసర్దుకున్నా తెములకుండా వుండేమిటి? ఒకవైపులాగితే యింకోకవైపు ఎత్తుగా వస్తూంది" అన్నామాటలు వినబడ్డాయి వెనక్కి తిరిగిచూచాను. గన్నేరు చెట్టుక్రిందనుండి వస్తున్నారు. యిద్దరు సమానవయస్సులోవున్న చేడేలు వార్లీ తిన్నగా నేనున్న కంపార్టుమెంటులోకే ప్రవేశిస్తున్నారు. నేను ఆతృతతో సిగరెట్టు సరిగా కాల్చకుండానే నాకంపార్టుమెంటు దగ్గరకు పోయాను. ఇద్దరూ కూర్చొనివున్నారు. బండి కదిలింది. తిరిగి సిగరెట్టు కాలుస్తూ తలుపుదగ్గర నిలబడున్నను అందులో ఒకామె "నెరజాణ" పత్రిక తిరుగవేస్తుంది. తరువాత నేను నాసీటు దగ్గరకు పోతూ "కొద్దిగా దారిస్తారా ?" sorry అంటూ ఆమె జరిగింది. ఎందుకోసము క్షమాపణో నాకర్థం కాలేదు. నాస్థానంలో నేను కూర్చున్నాను. ఆమె నావైపు ఒకా కోరగంటి చూపు చూచింది. చూపులోనే సౌజన్యం ఈమెను విడిచిపెట్టాను. రెండవ ఆమెవైపు చూచాను. పిరుదులుదాటి వ్రేలాడుతూన్న నల్లత్రాచు లాటిజడ, ధూమశకటవేగానికి ఎగురుతూన్న ద్రాక్షతీగెవంటి ముంగురులు, అప్రయత్నంగా సవరిస్తూన్న స్థనోత్తరీయం, పెదిమలపై స్థిరముగా కనపడుతూన్న చిరునగవు; ఆమె ధరించిన పాలపిట్టరంగు చీరె నన్ను ఉన్మత్తునిచేయటంలో ఆశ్చర్యమేముంది? ఆమెతో ప్రణయసంభాషణలో దిగటానికి అధికారపత్రాన్ని సృష్టించాను. ప్యాసింజరు బండి రేగుపాలెం యెలమంచిలిక్కి మధ్యప్రయాణంచేస్తుంది. వేళ సుమారు మధ్యాహ్నం ఒంటిగంటయుంది. డ్రైవరు "పైట్‌హార్సు" బుడ్డీబిగించియుండడంచేత ట్రెయిను నుంచి వేగంతో పోతూంది. ట్రెయిను ఏలాపోతే నాకేం సంబంధంలేదు. నగుమొగం నాయెదుట నాట్యంచేయటంచేత సంతోషం పట్టలేక సిగరెట్టు ముట్టించాను. రెండవ ఆమెవైపు చూచాను. ఆమెచెక్కిళ్ళసోయగాన్ని పరీక్షిస్తూన్నాను. వెంటనే నాచూపు ఆమెచేతిలో నున్న "నెరజాణ" పత్రికపైపడింది. ఆపదటంలో ఆప్రయత్నంగా యిరువురి [illegible]వు లో

కలత్యాయి. ఆమెసిగ్గుపడి పోయింది "మీరెక్కడ దిగుతారు ?" నాప్రశ్న "యలమంచిలి" ఆమెజవాబు ఇరువురి అందచందాలుచూచి ఆనందించటమే నాపని వాళ్ళ చిరునవ్వు చిల్లర కింద మారిస్తే అరడజను భావగీతాలు, నాలుగుఖండకావ్యాలు, ఒకబంధకవిత్వంతో కూడిన ప్రౌఢకావ్యం అవుతుంది. నన్ను నేనే మరచి పోయేవాణ్ణి అటువంటి సమయంలో నేను ఏ మాటలోనైనా వారికి దొరికిపోతానని నా మనస్సు ఢంకామీద దెబ్బకొట్టి చెబుతుంది. ఏది ఏలావున్నా వాళ్లు నాయెదుటవుండడమే నాకు మహాగర్వంగావుంది. యలమంచిలిలో బండిఆగింది. గుండెనీరైపోయింది. ఇటువంటి సమయాల్లో నాపాకు డైవరుస్నేహుగా పోవటం ? కొంచెం సెన్సుబుల్ గా ప్రవర్తించవద్దటండీ ? రెండుపిట్టలూ ఎగిరిపోయాయి. వేటకానికి మిగిలిన దోశఅతృతి. కండ్లుమూసుకొన్నాను. ఎడతెగని ఆలోచన చప్పునమెలకువ వచ్చింది......

..."గుడ్ బై" అని ప్లాటఫారంమీద యెవరితోనో అంటూ బండికదులుతూంటే తలుపు తోసుకొని చిన్నసూటుకేసుతో నొకయువ్వనవతి నాయింటర్ కంపార్టుమెంటులో ప్రవేశించింది. "ఏస్టేషనయింది ?" నాప్రశ్న "యలమంచిలి" ఆమె జవాబు. కూర్చొనియుండగా ఆపాదమస్తకం పరీక్షించాను. కాలిస బర్మాశాండల్సు, చేతికి రాడియం రిష్టువాచీ, మరొకచేతిలో సిగరెట్టుకేస్. "సిగరెట్టు కాల్చండి" అంటూ సిగరెట్టుకేసు అందించింది. సిగరెట్టు తీసుకొని ముట్టించాను. "మీరు ఎక్కడికి వెళ్తున్నారు ?" "వైజాగ్ వెళ్తున్నాను." "మీరేమి పనిచేస్తున్నారు ?" "లాచదువుతున్నాను," ఏమీ! ఈ యువతిసాహసం ! "మీరో ?" నేను అనకాపల్లి "తీక్షంగా చూస్తూంది సూదంటురాయి యినుము ఆకర్షించింది. "ఫిఫ్త్ఫార్మ్ ?" "అవును." "ఏప్రిల్" "కాదు మే" ఆమె నామన్మథసామ్రాజ్యానికి పట్టమహిషిని అయితే ! చూచిన కొద్దీచూడాలనే వుంది. తనివి తీరలేదు.

"Something wrong in your looks" అన్న దామె. శరీరంమీద పిడుగుపడ్డట్టయింది. కళ్ళు చీకట్లు కమ్మాయి. ప్రపంచమంతా అంధకారంగా కనపడింది. శరీరంలోని ప్రతి అణువూ తీవ్రవేదనకి లోనయింది చైతన్యం కలిగింది. ఆమెఫకాలున నవ్వించి. కిలకిలనవ్వు...గులకరాళ్ళమీద ప్రవహించే వాహినిలాంటినవ్వు... హేళనాపూర్వకమయిన నవ్వు. విషపూరితమయిన దారుణహాసము! అహా! "ఔర ఒకొ్కక్కతరి పువ్వుబోంట్లు కటారికత్రియల్" అని నిర్వచించిన పింగళసూరన్న అనుభవశాలి......

...............అనకాపల్లిలో బండి ఆగింది. మెఱుపువలె మాయమైంది. ఒహా! నిట్టూర్పు విడిచాను. బిచానామీద మేనువాల్చాను గోదావరిస్టేషను నుంచి జరిగిన విషయాలు వొకదాని వెనుక వొకటి జ్ఞప్తికి వచ్చాయి. ప్రేమ విషయంలో పురుషుడు బాహుదుర్బలుడు. Youngmen's love often lies not truely in their hearts, bet in thir eyes" అన్న షేక్స్పియరు వాక్యాన్నిసమర్థించడానికి నేనొకప్రబల ఉదాహరణము.